పల్లవి: వంద దేవుళ్ళే కలిసొచ్చినా అమ్మ నీలాగ చూడలేరమ్మ

కోట్ల సంపదే అందించినా నువ్విచ్చే ప్రేమే దొరకదమ్మ

నా రక్తమే ఎంతిచ్చినా నీ త్యాగాలనే మించునా

నీ రుణమే తీర్చాలంటే ఒక జన్మమ్ సరిపోదమ్మ

నడిచేటి కోవెల నీవేలే ||పల్లవి||

పగలైనా రాత్రైనా జాగారాలు

పిల్లల సుఖమే మెడ హారాలు |2|

దీపములా కాలి వెలుగే పంచేను

పసి నవ్వులే చూసి బాధే మరిచెను

నడిచే కోవెల అమ్మేలే ||పల్లవి||

నా రక్తమే ఎంతిచ్చినా నీ త్యాగాలనే మించునా

నీ రుణమే తీర్చాలంటే ఒక జన్మైనా సరిపోదమ్మ

నడిచేటి కోవెల నీవేలే

www.telugulyrics.org



Contributed By: